10- 5- 26 rakshana_praja jyothi Medhak.qxd 8/27/2026 4:59 AM Page 1

మన రాజధాని
# రక్షణ
నిజం మా బలం
బాపట్ల | గుంటూరు | పల్నాడు
గురువారం 27 ఆగస్టు 2026 పేజీలు : 4

## బొప్పూడికి గవర్నర్..

### రూ.10.99 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన




బొప్పూడి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.10.99 కోట్లతో చేపట్టనున్న పనులకు గురువారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శంకుస్థాపన చేయనున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యంగా పలు నిర్మాణాలు చేపట్టనున్నారు.

నరసరావుపేట, రక్షణ న్యూస్




## మేయర్ పీఠంపై కూటమిలో

# 'కుర్చీ' పంచాయితీ..!

◆గుంటూరుపై బీజేపీ--జనసేన కన్ను.. బోనబోయిన కుటుంబం నుంచి మేయర్ రేసులోకి!?

◆కావటి మనోహర్ నాయుడుపై బీజేపీ ఫోకస్.. టీడీపీ నిర్ణయమే కీలకం!

గుంటూరు మేయర్ పీఠం కోసం కూటమిలోనే పోటీ ఆసక్తికరంగా మారుతోంది. ఒకవైపు మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడును రంగంలోకి దింపేందుకు బీజేపీ పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతుండగా.. మరోవైపు జనసేన కూడా గుంటూరు మేయర్ స్థానాన్ని కోరుతున్నట్లు, బోనబోయిన కుటుంబం నుంచి మేయర్ అభ్యర్థిని నిలబెట్టే యోచనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. దీంతో కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ గుంటూరు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది.

గుంటూరు : రక్షణ న్యూస్




## సాగర్ కుడి కాలువకు తాగునీరు

◆ఐదు జిల్లాల దాహార్తి తీర్చేందుకు 8 టీఎంసీల కేటాయింపు

◆సాగునీటికి మళ్లిస్తే కఠిన చర్యలు.. ◆కాలువలపై ప్రత్యేక గస్తీ

ఐదు జిల్లాల ప్రజల దాహార్తి తీర్చేందుకు నాగార్జునసాగర్ కుడి కాలువకు బుధవారం ఉదయం తాగునీటిని విడుదల చేశారు. సుమారు 8 టీఎంసీల నీటిని కేటాయించిన అధికారులు.. ఈ నీటిని పంటల సాగుకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ మళ్లింపులను అడ్డుకునేందుకు కాలువలపై ప్రత్యేక గస్తీ బృందాలను రంగంలోకి దించారు.

10- 5- 26 rakshana_praja jyothi Medhak.qxd 8/27/2026 4:59 AM Page 2



# మేయర్ పీఠంపై కూటమిలో 'కుర్చీ' పంచాయితీ..!

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు : రక్షణ న్యూస్**

గుంటూరు నగర మేయర్ పీఠం చుట్టూ కూటమి రాజకీయాలు వేడెక్కుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మేయర్ స్థానాన్ని దక్కించుకునేందుకు కూటమిలోని బీజేపీ, జనసేన పార్టీలు తమదైన వ్యూహాలతో ముందుకు సాగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఒకవైపు మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడును తమవైపు తిప్పుకునేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుండగా.. మరోవైపు గుంటూరులో తమకు ఉన్న రాజకీయ బలాన్ని చూపిస్తూ మేయర్ పీఠాన్ని కోరేందుకు జనసేన కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

**కావటి చుట్టూ బీజేపీ లెక్కలు..**మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడుతో బీజేపీ నేతలు సంప్రదింపులు జరుపుతున్నట్లు ఇప్పటికే ప్రచారం తెరపైకి వచ్చింది. ఆయన బీజేపీలో చేరితే మేయర్ అభ్యర్థిగా బరిలోకి దింపాలన్న ఆలోచనలో ఆ పార్టీ ఉన్నట్లు సమాచారం. నగర రాజకీయాల్లో పరిచయం, గతంలో మేయర్‌గా పనిచేసిన అనుభవం, సామాజికవర్గ సమీకరణాలు వంటి అంశాలను బీజేపీ లెక్కల్లోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**జనసేన నుంచి బోనబోయిన శ్రీనివాస్ యాద వ్ ఫ్యామిలీ..!**ఇదే సమయంలో జనసేన కూడా గుంటూరు మేయర్ పీఠాన్ని అంత తేలిగ్గా వదులుకునే పరిస్థితిలో లేదన్న చర్చ మొదలైంది. గుంటూరులో బలమైన రాజకీయ కుటుంబంగా గుర్తింపు ఉన్న బోనబోయిన కుటుంబం నుంచి మేయర్ అభ్యర్థిని తెరపైకి తీసుకురావాలన్న ఆలోచన జనసేనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ముఖ్యంగా బోనబోయిన కుటుంబానికి గుంటూరు నగర రాజకీయాల్లో ఉన్న పరిచయాలు, జనసేనలో ఆ కుటుంబానికి ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో మేయర్ పదవిపై ఆ కుటుంబం నుంచి ఆశావహులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై పార్టీ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ఇటీవల గుంటూరుకు చెందిన జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస యాదవ్ పేరు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు వచ్చింది.

**టీడీపీ వైఖరే అసలు ట్విస్ట్..!...**బీజేపీ, జనసేన రెండూ మేయర్ పీఠంపై ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి తెలుగుదేశం పార్టీ నిర్ణయంపైనే పడింది. కూటమిలో మూడు పార్టీలు భాగస్వాములుగా ఉన్నప్పటికీ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు, మేయర్ పదవుల పంపకం ఇంకా పూర్తిగా ఖరారు కాలేదు. దీంతో గుంటూరు మేయర్ స్థానం విషయంలో టీడీపీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఉత్కంఠగా మారింది. టీడీపీ సీటును కోరితే బీజేపీ, జనసేన ఆశలు ఏ మేరకు నెరవేరతాయి? బీజేపీకి గుంటూరు మేయర్ స్థానాన్ని కేటాయిస్తే కావటి మనోహర్ నాయుడు పేరును ముందుకు తెస్తారా? జనసేనకు అవకాశం వస్తే బోనబోయిన కుటుంబానికి ఛాన్స్ దక్కుతుందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు గుంటూరు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

**కూటమిలో సీట్ల సర్దుబాటే కీలకం...**స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము బలంగా ఉన్న ప్రాంతాల్లో పోటీ చేస్తామని జనసేన ఇప్పటికే స్పష్టం చేసింది. దీంతో గుంటూరు వంటి కీలక నగరంపై జనసేన పట్టుదల పెంచుకునే అవకాశాలున్నాయన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.ఇక బీజేపీ మాత్రం ఇప్పటికే కావటి మనోహర్ నాయుడు వంటి బలమైన స్థానిక ముఖాన్ని తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం కావడంతో.. మేయర్ పీఠం కోసం ఆ పార్టీ కూడా గట్టిగానే పావులు కదుపుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

**ఎవరికి 'గుంటూరు'.. తేల్చేది ఎవరు?...**ఒకే కూటమిలో ఉన్న మూడు పార్టీలు.. ఒకే మేయర్ పీఠంపై కన్నేయడం గుంటూరు రాజకీయాలను ఆసక్తికర మలుపు తిప్పుతోంది. బీజేపీకి కావటి మనోహర్ నాయుడు.. జనసేనకు బోనబోయిన కుటుంబం.. టీడీపీకి తన రాజకీయ లెక్కలు.. ఇలా మూడు వర్గాలూ తమ తమ వ్యూహాలతో ముందుకు వెళ్తున్న పరిస్థితి కనిపిస్తోంది.చివరికి గుంటూరు మేయర్ పీఠం ఎవరికి దక్కుతుంది? కూటమి ధర్మం పేరుతో రాజీ జరుగుతుందా? లేక బలాబలాల ఆధారంగా సీటు కేటాయిస్తారా? అన్నదే ఇప్పుడు అసలు ఉత్కంఠ. టీడీపీ తీసుకునే ఒక్క నిర్ణయం గుంటూరు మేయర్ రేసు మొత్తాన్ని మార్చే అవకాశముంది.

# బొప్పూడికి గవర్నర్..

**నరసరావుపేట, రక్షణ న్యూస్**

బొప్పూడి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తూ చేపట్టనున్న పనులకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గురువారం శంకుస్థాపన చేయనున్నారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామంలోని ఆలయంలో ఉదయం 11.30 గంటలకు కార్యక్రమం జరగనుంది. మొత్తం రూ.10.99 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

**ఆలయ రూపురేఖలు మారేలా..**బొప్పూడి వెంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా గరుడ వాహనం ఏర్పాటు, పుష్కరిణీ శుభ్రపరిచే పనులు, కొండపైకి రహదారి నిర్మాణం, మెట్ల మార్గం పక్కన కళ్యాణ మండపం నిర్మాణం వంటి పనులు చేపట్టనున్నారు. వీటితో ఆలయ పరిసరాలు మరింత అభివృద్ధి చెందడంతో పాటు భక్తులకు సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.

**ఏర్పాట్ల పరిశీలన..**గవర్నర్ పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనా సింహా బుధవారం ఉదయం 11 గంటలకు బొప్పూడి దేవస్థానానికి చేరుకుని పర్యటన ఏర్పాట్లను పరిశీలించనున్నారు. గవర్నర్ రాక, శంకుస్థాపన కార్యక్రమం, భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలపై అధికారులు దృష్టి సారిస్తున్నారు.రూ.10.99 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గవర్నర్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుండటంతో బొప్పూడిలో సందడి నెలకొంది.

# సాగర్ కుడి కాలువకు తాగునీరు

మొదటి పేజీ తరువాయి

**గురజాల : రక్షణ న్యూస్**

తాగునీటి అవసరాలకు నాగార్జునసాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేశారు. వేసవి నేపథ్యంలో పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు బుధవారం ఉదయం కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఐదు జిల్లాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు 8 టీఎంసీల నీటిని కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఈ నీటిని వినియోగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.కుడి కాలువకు నీటి విడుదలతో ఆయా జిల్లాల్లో తాగునీటి అవసరాలకు కొంత ఉపశమనం లభించనుంది. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా నీటి లభ్యతను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు, స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకుని తాగునీటికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**పంటలకు మళ్లిస్తే చర్యలు...**తాగునీటి అవసరాల కోసం విడుదల చేస్తున్న నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ పంటల సాగుకు మళ్లించరాదని అధికారులు స్పష్టం చేశారు. తాగునీటి కోసం కేటాయించిన నీటిని వ్యవసాయ అవసరాలకు వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీటి కొరత సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కేటాయించిన నీటిని నిర్దేశిత ప్రయోజనానికే వినియోగించాలని సూచించారు.

**కాలువలపై ప్రత్యేక నిఘా...**

నీటి అక్రమ మళ్లింపును అరికట్టేందుకు కుడి కాలువ పరిధిలో ప్రత్యేక గస్తీ బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కాలువల వెంట సిబ్బంది నిరంతరం పర్యటిస్తూ నీటి ప్రవాహాన్ని పరిశీలించనున్నారు. అనధికారికంగా నీటిని మళ్లించే ప్రయత్నాలు, కాలువలకు అక్రమంగా మోటార్లు, పంపులపై ప్రత్యేక దృష్టి సారి ంచనున్నారో కాలువలపై అనధికారికంగా ఏర్పా టు చేసిన మోటా ర్లు, పంపులను తొలగించే చర్యలను అధికారులు ప్రారంబి ,ంచారు. ఎక్కడైనా అక్రమంగా నీటిని తోడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

**ప్రజలు సహకరించాలి..**తాగునీటి కోసం కేటాయించిన నీటిని దుర్వినియోగం చేయకుండా రైతులు, ప్రజలు అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు. ప్రస్తుతం విడుదల చేస్తున్న నీరు పంటల సాగు కోసం కాదని, పూర్తిగా తాగునీటి అవసరాల కోసమేనని స్పష్టం చేశారు. నీటిని అక్రమంగా మళ్లించడం వల్ల తాగునీటి సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ఎవరూ నిబంధనలు ఉల్లంఘించవద్దని సూచించారు.ఐదు జిల్లాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు విడుదల చేసిన ఈ నీటిని సక్రమంగా వినియోగించేలా అధికారులు పటిష్ట నిఘా ఏర్పాటు చేయడంతో.. తాగునీటి కేటాయింపులు పక్కదారి పట్టకుండా చర్యలు మరింత కఠినతరం కానున్నాయి.

## కాకుమానులో ఓటర్ల జాబితా విడుదల

### పంచాయతీల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల వివరాలు

**రక్షణ న్యూస్, గుంటూరు,**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాకుమాను మండలంలో గ్రామపంచాయతీల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు తాజా సమాచారం. పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల నిర్ణయానికి సామాజిక వర్గాల వారీగా ఓటర్ల వివరాలు కీలకంగా ఉంటాయి. అందువల్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది .గ్రామపంచాయతీల వారీగా వివరాలను అందుబాటులోకి తీసుకురావడంతో రాజకీయ పార్టీలు కూడా తమ తమ స్థాయిలో బలాబలాలను అంచనా వేసే అవకాశం ఉంది.వేడెక్కుతున్న నేపథ్యంలో ఓటర్ల జాబితా అంశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.జాబితాలో పేర్లు, వర్గీకరణ, ఇతర వివరాల్లో అభ్యంతరాలు ఉంటే నిబంధనల ప్రకారం పరిష్క రించాల్సి ఉంటుంది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గొట్టిముక్కలలో వీల్‌చైర్లు పంపిణీ

**గురజాల రక్షణ న్యూస్**

గురజాల మండలం గొట్టిముక్కల గ్రామంలో వికలాంగులు, బాధితులకు వీల్‌చైర్లు, ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 'అడుగుబాటలో' కార్యక్రమంలో భాగంగా ఈ సహాయక పరికరాలను అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో గాయపడి నడవలేని స్థితిలో ఉన్నవారితో పాటు పోలియో, పక్షవాతం బారిన పడిన బాధితులకు వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు అందించారు. దీంతో బాధితులకు కొంతమేర ఉపశమనం కలిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రొండి సాంబయ్య, రావిపాటి రవికుమార్, రొండి పోలు రాజు, బోజవతు నరసింహ నాయక్, కటికల అక్కులు, బొల్లం నాగరాజు, అమర్ నాయక్, జిల్లాబోయన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



గ్రామ నాయకులు మాట్లాడుతూ గొట్టిముక్కల గ్రామ ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యలను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మాజీ సైనికుడికి ఘన నివాళులు

**బాపట్ల రక్షణ న్యూస్**

బాపట్ల పట్టణంలోని నరాలసెట్టిపాలెం కోర్టు ప్రాంతంలో స్వర్గీయ మాజీ సైనికుడు గంపాల సుబ్బారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు హాజరై సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆనందరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ సైనికుడు గంపాల సుబ్బారెడ్డిని స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సుబ్బారెడ్డి స్థానంలో ఎస్‌బీఐలో ఉద్యోగం పొందిన ఆయన కుమార్తె షాలిని రెడ్డిని రాష్ట్ర అధ్యక్షులు అభినందించారు. ఇంజనీరింగ్ చదువుతున్న కుమారుడు తరుణ్ రెడ్డి కుటుంబ బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని



సూచించారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జాయింట్ సెక్రెటరీ పీటా సారధి, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు దూళ్ళ వెంకటేశ్వర్లు, బక్కా రామకృష్ణారెడ్డి, పూడా నాగరాజు, సింగా రెడ్డి, ఆట్ల శివ కేశవరెడ్డి, నంగనం నాగరాజు, నలాడి దాస్ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది ఆనందరావు, రాజేష్, వెంకట రాజేష్, శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.

# గుంటూరులో వీధి దీపాలపై కమిషనర్ సీరియస్

## వారం రోజుల్లో సమస్యలన్నీ పరిష్కరించాలి..

**రక్షణ న్యూస్, గుంటూరు,**

గుంటూరు నగరంలో వీధి దీపాల నిర్వహణపై నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ దృష్టి సారించారు. వీధి దీపాలకు సంబంధించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను వారం రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు పనిచేయకపోవడం, మరికొన్ని చోట్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ ఆదేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నగరంలో ప్రధాన రహదారులతో పాటు కాలనీలు, అంతర్గత వీధులు, ప్రధాన కూడళ్లలో వీధి దీపాలు ప్రజల భద్రతకు కీలకంగా మారాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో వెలుతురు సరిగా లేకపోతే ప్రమాదాలకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి సమస్య



పరిష్కరించే విధానాన్ని మరింత పటిష్టం చేయాలని కమిషనర్ సూచించినట్లు హెచ్‌ఎంటీవీ వెల్లడించింది. వీధి దీపాల నిర్వహణలో కేవలం పాడైన బల్బులను మార్చడం మాత్రమే కాకుండా విద్యుత్ కనెక్షన్లు, స్తంభాల పరిస్థితి, కేబుళ్ల భద్రత వంటి అంశాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఫిర్యాదుల పరిష్కారానికి గడువు విధించడంతో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాల్సి ఉంటుంది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నమోదు చేసి వాటి పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా వ్యవస్థను రూపొందించాలని నగరవాసులు కోరుతున్నారు. నగర విస్తరణకు అనుగుణంగా కొత్త ప్రాంతాల్లో కూడా వీధి దీపాల సౌకర్యాన్ని మెరుగుపరచాల్సిన అవసరం ఉంది.

# సాగర్ కుడి కాలువకు తాగునీరు

**గురజాల రక్షణ న్యూస్**



నాగార్జునసాగర్ కుడి కాలువ ద్వారా ఐదు జిల్లాల తాగునీటి అవసరాల నిమిత్తం అధికారులు బుధవారం ఉదయం నీటిని విడుదల చేశారు. తాగునీటి ఎద్దడిని నివారించేందుకు సుమారు 8 టీఎంసీల నీటిని కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈ నీటిని కేవలం తాగునీటి అవసరాలకే వినియోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పంటల సాగుకు మళ్లించరాదని స్పష్టం చేశారు. నీటి అక్రమ మళ్లింపును అరికట్టేందుకు కాలువలపై ప్రత్యేక గస్తీ బృందాలను ఏర్పాటు చేశారు. అలాగే కాలువలపై అనధికారికంగా ఏర్పాటు చేసిన మోటార్లు, పంపులను తొలగించే చర్యలు చేపట్టారు. తాగునీటి అవసరాలకు కేటాయించిన నీటిని పంటలకు మళ్లిస్తేకఠినచర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ప్రజల నమ్మకమే మా బలం

## ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు



**మార్టూరు రక్షణ న్యూస్**

మార్టూరు, వలపర్ల గ్రామాల్లో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత రెండేళ్లగా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీస్సులు, నమ్మకమే తమకు బలమని పేర్కొంటూ, పర్చూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# గుంటూరు పశ్చిమంలో ఎమ్మెల్యే గ్రీవెన్స్

## కార్యకర్తలు, ప్రజల సమస్యలపై గల్లా మాధవి దృష్టి

**రక్షణ న్యూస్, గుంటూరు,**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే గల్లా మాధవి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలు, స్థానిక మౌలిక వసతులు, వ్యక్తిగత సమస్యలను పలువురు వివరించినట్లు తాజా సమాచారం వెల్లడిస్తోంది. ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా అధికార యంత్రాంగంపై కూడా బాధ్యత పెరుగుతుంది. ముఖ్యంగా పింఛన్లు, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, ఇళ్లకు సంబంధించిన సమస్యలు వంటి అంశాలపై ప్రజలు వినతులు అందజేస్తుంటారు. గుంటూరు నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. కాలనీల్లో రహదారుల పరిస్థితి, పారిశుధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలు తరచూ ప్రజల నుంచి వస్తున్నాయి. వీటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. ఇదే సమయంలో పార్టీ కార్యకర్తల సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా సమన్వయం అవసరమని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

10- 5- 26 rakshana_praja jyothi Medhak.qxd 8/27/2026 4:59 AM Page 4



## స్ఫూర్తి కార్యక్రమానికి ఆహ్వాన పత్రికలు




చీరాల రక్షణ న్యూస్

చీరాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఈ నెల 30న విజయవాడలో నిర్వహించున్న సంచార, అర్ధసంచార, విముక్తి జాతుల స్ఫూర్తి విముక్తి దినోత్సవ కార్యక్రమం ఆహ్వాన పత్రికలను ఆవిష్క రించారు. బాపట్ల జిల్లా బీజేపీ అధ్యక్షులు మువ్వల వెంకటరమణా రావు అధ్యక్షతన, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ తాడివల స దేవరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మువ్వల వెంకటరమణారావు మాట్లాడుతూ డి.ఎన్.టీ., ఎన్.టీ. జాతుల అభివృద్ధి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూ పుతోందన్నారు. వారి హక్కులు, గుర్తింపు, సంక్షేమం కోసం బీజేపీ కృషి చేస్తోందని తెలిపారు. డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ సంచార, అర్ధసంచార, విముక్తి జాతులు దేశ చరిత్రలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నా రు. ఈ నెల 30న విజయవాడలో జరిగే స్ఫూర్తి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ, ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరులో కొత్త సిల్క్ షోరూం

### కంచీపురం పెరుమాళ్లు సిల్క్స్‌ను ప్రారంభించిన గల్లా మాధవి

రక్షణ న్యూస్, గుంటూరు,

గుంటూరు నగరంలోని లక్ష్మీపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన కంచీపురం పెరుమాళ్లు సిల్క్స్ షోరూం ప్రారంభమైంది. గుంటూరు ఎమ్మెల్యే గల్లా మాధవి ఈ షోరూంను ప్రారంభించినట్లు హెచ్ఎంటీవీ వెల్లడించింది. లక్ష్మీపురం గుంటూరులో ప్రముఖ వాణిజ్య ప్రాంతాల్లో ఒకటిగా కొనసాగుతోంది. కొత్తగా వస్త్ర వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడంతో స్థానికంగా వ్యాపార కార్యకలాపాలు మరింత విస్తరించే అవకాశం ఉంది. ముఖ్యంగా పట్టు చీరలు, సంప్రదాయ వస్త్రాలకు గుంటూరు, పరిసర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉండటంతో ఈ తరహా షోరూంల ఏర్పాటుకు వ్యాపార వర్గాలు ఆసక్తి చూపుతున్నాయి. కొత్త వాణిజ్య సంస్థల రాకతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. వస్త్ర విక్రయాలతో పాటు షోరూం నిర్వహణ, సేల్స్, ఇతర సేవలకు సిబ్బంది అవసరం ఏర్పడుతుంది. నగరంలో వ్యాపార వాతావరణాన్ని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వ్యాపారవేత్తలు చెబుతున్నారు. పండుగలు, వివాహాల సీజన్‌లో పట్టు వస్త్రాలకు డిమాండ్ అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో గుంటూరులో కొత్తగా ఏర్పాటు చేసిన షోరూం వినియోగదారులకు మరిన్ని ఎంపికలు అందించే అవకాశం ఉంది.

## చీరాలలో ఓటర్ల జాబితాపై కలెక్టర్ ఫోకస్

### పోలింగ్ కేంద్రాల పరిశీలన.. ఏర్పాట్లపై అధికారులకు సూచనలు

రక్షణ న్యూస్, బాపట్ల,

చీరాల ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ పరిశీలించారు. పేరాలలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించి అక్కడి మౌలిక సదుపాయాలు, ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ కేంద్రాల పరిస్థితి కీలకం. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కేంద్రాల్లో తగిన సదు పాయాలు ఉండాలి. తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపు లు, భద్రత అంశాలను అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు మార్పులు, చేర్పులు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిష్కరించాల్సి ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా అంశం రాజకీయంగానూ కీలకంగా మారే అవకాశం ఉంది. జాబితా తయారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని రాజకీయ పార్టీలు కోరుతున్నాయి.

# పల్నాడుకు సాగునీటి ఊరట

## నాగార్జునసాగర్ నుంచి 8 టీఎంసీల నీటి విడుదల

రక్షణ న్యూస్, పల్నాడు,

నాగార్జునసాగర్ నుంచి 8 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు తాజా సమాచారం. జవహర్ కాలువ ద్వారా 442 తాగునీటి చెరువులను నింపే లక్ష్యంతో నీటిని వినియోగించనున్నట్లు ప్రజాశక్తి, ఇతర వార్తా వనరులలో సమాచారం వెలువడింది. సాగర్ నీటి విడుదల పల్నాడు, గుంటూరు ప్రాంతాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. సాగునీటితో పాటు తాగునీటి అవసరాలకు కూడా సాగర్ జలాలు కీలకంగా మారాయి. వేసవి అనంతరం పలు ప్రాంతాల్లో నీటి లభ్యతపై ఆందోళనలు ఉండటంతో చెరువులను నింపే చర్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. జవహర్ కాలువ పరిధిలోని తాగునీటి చెరువులకు నీరు చేరితే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కొంతవరకు తగ్గే అవకాశం ఉంది. అయితే నీటిని చివరి చెరువు వరకు సమర్థంగా తరలించడం అధికారులకు సవాలుగా మారనుంది. కాలువల పరిస్థితిని ముందుగానే పరిశీలించి లీకేజీలు, గండ్లు ఉన్న ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టాల్సి ఉంటుంది. మరోవైపు సాగునీటి అవసరాలు ఉన్న ప్రాంతాల్లో రైతులు కూడా నీటి లభ్యతపై ఆశలు పెట్టుకున్నారు. నీటి విడుదలను పంట అవసరాలకు అనుగుణంగా సమర్థంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. కాలువలకు నీరు వచ్చిన సమయంలో అక్రమ మళ్లింపులు జరగకుండా అధికారులు నిఘా పెట్టాలని రైతులు కోరుతున్నారు.

# బొప్పూడి వెంకటేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ

## రూ.10.99 కోట్ల అభివృద్ధి పనులకు రేపు గవర్నర్ శంకుస్థాపన

రక్షణ న్యూస్, నరసరావుపేట,

పల్నాడు జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన బొప్పూడి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.10.99 కోట్లతో చేపట్టనున్న పనులకు గురువారం రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శంకుస్థాపన చేయనున్నారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామంలోని ఆలయంలో ఉదయం 11.30 గంటలకు కార్యక్రమం జరగనుంది. గరుడ వాహనం ఏర్పాటు, పుష్కరిణీ శుభ్రపరిచే పనులు, కొండపైకి రహదారి నిర్మాణం, మెట్ల మార్గం పక్కన కళ్యాణ మండపం నిర్మాణం తదితర పనులను చేపట్టనున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా అభివృద్ధి పనులను చేపడుతున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను పరిశీలిస్తోంది. జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనా సింహా బొప్పూడి దేవస్థానానికి వెళ్లి పర్యటన ఏర్పాట్లను పరిశీలించనున్నారు. అభివృద్ధి పనులు పూర్తయితే బొప్పూడి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. రహదారి, మెట్ల మార్గం, పుష్కరిణీ, కళ్యాణ మండపం వంటి సౌకర్యాలు భక్తులకు ఉపయోగపడనున్నాయి.

# చీరాలలో 11 కిలోల గంజాయి పట్టివేత

## ఇద్దరు అరెస్టు..

## రవాణా ముఠాపై పోలీసుల ఆరా

రక్షణ న్యూస్, బాపట్ల,

చీరాల వన్‌టౌన్ పోలీసుల పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి 11 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంజాయిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారు? ఎక్కడికి తరలిస్తున్నారు? దీని వెనుక మరెవరైనా ఉన్నారా? అనే అంశాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. నిందితుల నుంచి లభించిన సమాచారంతో సరఫరా వ్యవస్థలోని ఇతర వ్యక్తుల వివరాలను కూడా సేకరించే అవకాశం ఉంది. జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు నిఘా పెంచుతున్న నేపథ్యంలో ఈ పట్టివేతకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాన రహదారులు, రవాణా మార్గాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. మాదకద్రవ్యాల వినియోగం ముఖ్యంగా యువతపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో సరఫరా వ్యవస్థను పూర్తిగా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. కేవలం చిన్నస్థాయి రవాణాదారులను పట్టుకోవడం కాకుండా సరఫరా వెనుక ఉన్న ప్రధాన వ్యక్తులను గుర్తించాల్సిన అవసరం ఉంది. పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి ఎక్కడి నుంచి వచ్చింది, దాని విలువ ఎంత, ఎవరికి సరఫరా చేయాల్సి ఉంది అనే వివరాలను దర్యాప్తులో వెల్లడించే అవకాశం ఉంది.

# సముద్రతీరంలో శివుడు.. విష్ణుమూర్తి విగ్రహాలు

## వేటపాలెం తీరంలో వెలుగులోకి.. భక్తుల్లో ఆసక్తి

రక్షణ న్యూస్, బాపట్ల,

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పొట్టి సుబ్బాయపాలెం సముద్ర తీరంలో శివుడు, విష్ణుమూర్తికి సంబంధించిన విగ్రహాలు కనిపించడం స్థానికంగా ఆసక్తికరంగా మారింది. సముద్రతీరంలో విగ్రహాలు కనిపించడంతో స్థానికులు వాటిని పరిశీలించేందుకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఈ ఘటనపై హెచ్ఎంటీవీ తాజా సమాచారం వెల్లడించింది. సముద్ర తీరంలో విగ్రహాలు ఎలా ప్రత్యక్షమయ్యాయన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. సముద్రపు అలల ప్రభావంతో ఇసుక తొలగిపోవడంతో గతంలో అక్కడ ఉన్న నిర్మాణాలు లేదా విగ్రహాలు బయటపడ్డాయా? లేక మరెక్కడి నుంచైనా కొట్టుకొచ్చాయా? అనే అంశాలపై స్థానికులు చర్చించుకుంటున్నారు. విగ్రహాల చారిత్రక నేపథ్యం, వాటి కాలం, నిర్మాణ శైలి వంటి అంశాలపై పురావస్తు నిపుణులు పరిశీలిస్తే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఎలాంటి నిర్ణయానికి రాకముందు అధికారికంగా పరిశీలన జరపాల్సిన అవసరం ఉంది. విగ్రహాలు బయటపడిన విషయం తెలిసిన వెంటనే స్థానికులు వాటిని చూసేందుకు ఆసక్తి చూపారు. అధికారులు కూడా ప్రదేశాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

10- 5- 26 rakshana_praja jyothi Medhak.qxd 8/27/2026 4:59 AM Page 5



# పిల్లల భద్రత పై నిర్లక్ష్యమేనా?

**చీరాల రక్షణ న్యూస్**

చీరాల కొత్తపేటలోని నారాయణ పాఠశాల బస్సులో చోటుచేసుకున్న ప్రమాదం విద్యార్థుల భద్రతపై పాఠశాల యాజమాన్యం అనుసరిస్తున్న తీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. బస్సు అద్దం పగలడంతో అదే పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న జాషువా డేనియల్ బస్సు నుంచి జారిపడి తీవ్రంగా గాయపడినట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రమాదంలో విద్యార్థి కంటి సమీపంలో తీవ్ర గాయం కావడంతో పాటు, కంటి పక్కన ఉన్న ఎముక విరిగినట్లు వైద్యులు తెలిపారని విద్యార్థి తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుడి పరిస్థితిని చూసి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.అయితే ప్రమాదం జరిగిన అనంతరం పాఠశాల యాజమాన్యం తమ కుటుంబాన్ని పట్టించుకోలేదని విద్యార్థి తల్లి ఆరోపించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి, వైద్య ఖర్చులు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై యాజమాన్యాన్ని ప్రశ్నించగా తమను బెదిరించేలా వ్యవహరించారని ఆమె వాపోయారు.విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన పాఠశాల యాజమాన్యం ప్రమాదం అనంతరం బాధిత కుటుంబానికి అండగా నిలవకపోవడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను పాఠశాలలో చేర్పించుకునే సమయంలో భద్రత, రవాణా సౌకర్యాల విషయంలో ఎన్నో హామీలు ఇచ్చే యాజమాన్యాలు, ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.బస్సు నిర్వహణ, అద్దాల భద్రత, విద్యార్థుల



రవాణాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించారా లేదా అనే అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పాఠశాల యాజమాన్యాలపై కఠిన పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రమాదానికి బాధ్యులెవరు, బస్సు భద్రతా ప్రమాణాలు పాటించారా, ప్రమాదం అనంతరం బాధిత విద్యార్థికి మరియు కుటుంబానికి యాజమాన్యం ఎలాంటి సహాయం అందించింది అనే అంశాలపై ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.పిల్లల భద్రతను విస్మరించి, ప్రమాదం జరిగిన తర్వాత బాధిత తల్లిదండ్రుల ఆవేదనను పట్టించుకోకపోవడం మానవత్వానికి విరుద్ధమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం వహించే యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మాలక్ష్మమ్మ తిరునాళ్లలో ఎమ్మెల్యే పూజలు

**బాపట్ల రక్షణ న్యూస్**



బాపట్ల మండలం వెదుళ్లపల్లి వడ్డెపాలెం గ్రామంలో శ్రీ మాలక్ష్మమ్మ తిరునాళ్ల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరిపై శ్రీ మాలక్ష్మమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.తిరునాళ్ల సందర్భంగా ఆలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో వెదుళ్లపల్లి కొత్తపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారు వెంకటేశ్వర్లు, దేవళ్ళ వెంకయ్య, బూర్సు సుబ్బారావు తదితరులతో పాటు గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసుల ఉక్కుపాదం

**చందోలు రక్షణ న్యూస్**



బాపట జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు చందోలు పోలీసులు రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా చందోలు--పొన్నూరు ప్రధాన రహదారిపై ఎస్సై కె. మాధవరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరిం చకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారితో పాటు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులను పోలీసులు గుర్తించి తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటి ంచని వాహనదారులకు ఈ-చలాన్లు విధించారు.ఎస్సై కె. మాధవరావు తెలిపిన వివరాల ప్రకారం.. రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.వాహనం నడిపే సమయంలో హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని ఎస్సై సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరావు స్పష్టం చేశారు. వాహనదారులు పోలీసుల తనిఖీలకు సహకరించి, రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని కోరారు.హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యతని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఈ-చలాన్లతో పాటు అవసరమైన చట్టపరమైన చర్యలు తప్పవని చందోలు పోలీసులు హెచ్చరించారు.

# ఈ-పర్మిట్‌తో మార్కెటింగ్‌లో పారదర్శకత

**వినుకొండ రక్షణ న్యూస్**



వినుకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కాపురం రోడ్డులో ఉన్న చెక్‌పోస్ట్‌ను రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ కమిషనర్ పి. రవి సుభాష్ బుధవారం సందర్శించారు. మార్కెటింగ్ శాఖలో డిజిటలైజేషన్‌లో భాగంగా అమలు చేస్తున్న ఈ-ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ విధానాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.చెక్‌పోస్ట్‌లో అనుమతుల జారీ ప్రక్రియ, డిజిటల్ విధానంలో జరుగుతున్న పర్యవేక్షణ, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా తీరును కమిషనర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ-ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ విధానం ద్వారా మార్కెటింగ్ వ్యవస్థలో పారదర్శకత పెరగడంతో పాటు రైతులు, వ్యాపారులకు మరింత సౌలభ్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డును కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ యార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.మార్కెట్ యార్డు అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పి. రవి సుభాష్ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. దీంతో యార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పీఎస్ వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా మార్కెటింగ్ ఏడీ కె.వి.ఎన్. ఉపేంద్ర కుమార్, యార్డ్ సెక్రటరీ ఎస్. శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారుమూరి అరెస్టుపై వైఎస్సార్సీపీ ఫైర్



**గుంటూరు రక్షణ న్యూస్**

బీసీ నేత కారుమూరి నాగేశ్వరరావు అరెస్టు దుర్మార్గమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నేతలు మండిపడ్డారు. బీసీ నేతలను లక్ష్యంగా చేసుకుని చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.గుంటూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు తాడిబోయిన వేణు, జిల్లా పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సిరిబోయిన అవినాష్ మాట్లాడుతూ కారుమూరి నాగేశ్వరరావు అరెస్టును తీవ్రంగా ఖండించారు. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీసీ నేతలపై కేసులు బనాయిస్తూ వేధింపులకు పాల్పడుతోందని విమర్శించారు.బీసీ నేతలే లక్ష్యంగా ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని, రాజకీయ కక్ష సాధింపులకు స్వస్తి పలికి ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.బీసీల సంక్షేమం, హక్కుల కోసం వైఎస్సార్సీపీ నిరంతరం పోరాడుతుందని, బీసీ నేతలపై జరుగుతున్న వేధింపులను పార్టీ శ్రేణులు ఐక్యంగా ఎదుర్కొంటాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ కొండా రవి, పశ్చిమ బీసీ సెల్ అధ్యక్షుడు అరవింద్ ఓలేటి, పశ్చిమ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఆర్నాల్డ్, దాసరి శ్రీకాంత్ యాదవ్, పూర్ణచంద్రరావుతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.